క్లుప్తంగా

చెరువు ఆక్రమణపై కలెక్టర్‌కు ఫిర్యాదు

కోటబొమ్మాళి: ఎత్తురాళ్లపాడు గ్రామంలోని కుర్మసాగరం చెరువులో 50 సెంట్లను టీడీపీ నాయకుడుగా చలామణవుతున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు సనపల గురయ్య ఆక్రమించుకున్నారని ఆ గ్రామ సర్పంచ్ తలగాన గణపతి రావు ఆరోపించారు. ఈ మేరకు సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన గ్రీవెన్స్‌సెల్‌లో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చెరువు ఆక్రమణపై టెక్కలి సబ్‌కలెక్టర్‌కు ఇప్పటికే ఫిర్యాదు చేసినప్పటికీ తగు చర్యలు చేపట్టలేదని, ఇప్పటికైన తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు.

రోటరీ క్లబ్ అధ్యక్షుడిగా చలపతిరావు



బాధ్యతలు స్వీకరిస్తున్న చలపతిరావు

సోంపేట: సోంపేట రోటరీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా జుత్తు చలపతిరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పూర్వపు అధ్యక్షుడు దుద్ది శ్రీనివాస రావు నుంచి సోమవారం బాధ్యతలు చేపట్టారు. కారవర్గ ఎన్నికను ఎలెక్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణచక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యదర్శిగా శివాజీ ఈపరి, ఉపాధ్యక్షుడిగా కొంచాడ కిరణ్‌కుమార్, జాయంట్ కార్యదర్శిగా కొంచాడ సాయినాథ్, కోశాధికారిగా జామి వెంకటరమణ, పలువురు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.

రూ. 30 వేల విరాళం

కత్తివరం గ్రామదేవత ఆలయ అభివృద్ధికి రోటరీ పూర్వపు అధ్యక్షుడు దుద్ది శ్రీనివాసరావు రూ. 30 వేలు విరాళాన్ని ప్రకటించారు. ఈ మొత్తాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. సోంపేట గ్రంథాలయానికి రెండు ఫ్యాన్లు అందించారు.

ఎమ్మెల్యే అశోక్‌ను కలిసిన డిజిటల్ అసిస్టెంట్లు


ఎమ్మెల్యే అశోక్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న డిజిటల్ అసిస్టెంట్లు

కవిటి: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న తమ సమస్యల్ని పరిష్కరించాలని ఇచ్ఛాపురం నియోజకవర్గ డిజిటల్ అసిస్టెంట్లు కోరారు. ఈ మేరకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌ను రామయ్యపుట్టుగలోని ఆయన నివాసంలో సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన నేపథ్యంలో అశోక్‌కు దుశ్శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎరువులను సరైన ప్రదేశంలో నిల్వ చేయాలి


ఎరువుల దుకాణంలో తనిఖీలు చేస్తున్న అధికారులు

సోంపేట: ఎరువులు, పురుగు మందులను సరైన ప్రదేశాల్లో నిల్వ ఉంచాలని ఎరువుల షాపు డీలర్లకు వ్యవసాయాధికారులు సూచించారు. కొర్లాం గ్రామంలో ఎరువుల దుకాణాన్నిన్ని శ్రీకాకుళం విజిలెన్స్ డీఎస్పీ కిరణ్‌కుమార్, తాడేపల్లిగూడెం వ్యవసాయ సంచాలకులు పలివేల మురళీకృష్ణ సోమవారం తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైన అనుమతి పత్రాలు లేని 86,056 రూపాయల విలువైన ఉత్పత్తుల అమ్మకాలను నిలుపుదల చేశారు. జిల్లా వ్యవసాయ కార్యాలయ తనిఖీ అధికారి మురళీధర్, స్థానిక వ్యవసాయాధికారి బి.నర్సింహమూర్తి ఉన్నారు.

హెల్మెట్ విధిగా వాడాలి



మాట్లాడుతున్న జడ్జి తేజ చక్రవర్తి మల్ల

టెక్కలి: వాహనదారులు విధిగా హెల్మెట్ వాడాలని టెక్కలి జూనియర్ సివిల్ జడ్జి ఎస్‌హెచ్ ఆర్ తేజ చక్రవర్తి మల్ల అన్నారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడిపితే కలిగే ప్రమాదాలపై టెక్కలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా ప్రయాణాలు సాగించి ప్రమాదాలకు గురైన వారిలో అత్యధికంగా యువతే ఉంటున్నారన్నారు. ఎంవీఐ డి.సంజీవరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.వివేకానంద, ఎస్ఐ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ టి.గోవిందమ్మ, పాల్గొన్నారు.

ఫెర్టిలైజర్ డీలర్‌కు షోకాజ్ నోటీసు

కంచిలి: కంచిలిలోని ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయదారి భగవాన్ గుప్తా అండ్ కో దుకాణాన్ని ప్రత్యేక అధికారుల బృందం సోమవారం తనిఖీ చేసి చేసింది. అమ్మకం నిర్వహణలో లోపాలుండటంతో, సరిచేయాలని సూచిస్తూ షోకాజ్ నోటీసును జారీ చేశారు.


నందిగాం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పేరాడ తిలక్ తదితరులు


కోటబొమ్మాళి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు


కంచిలి: కేసరపడలో పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న పార్టీ సీనియర్ నేత ఇప్పిలి క్రిష్ణారావు

ప్రజల మదిలో మారాజు వైఎస్సార్

- ఘనంగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు

టెక్కలి:

అభివృద్ధి ప్రదాత, మహానాయకుడు, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ప్రజల మదిలో సుస్థిర స్థానంలో ఉన్నారని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా సోమవారం టెక్కలిలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దువ్వాడ మాట్లాడుతూ.. వైఎస్సార్ పాలనలో రాష్ట్రంలో అన్ని వర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందజేసి ప్రజల మదిలో చెరగని ముద్ర వేసుకున్నారని గుర్తు చేశారు. ఆయన తరువాత యువనేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రజా సంక్షేమ పథకాలతో పేద, సామాన్య వర్గాల్లో మంచి గుర్తింపు సాధించారన్నారు. రాజశేఖరరెడ్డి ఆశయ సాధనలో భాగంగా ఆయన తనయుడు జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా పనిచేసిన ఐదేళ్ల పాలనలో అన్నివర్గాలకు అవసరమైన సంక్షేమ పథకాలు అందజేసి దశాబ్దాల కీర్తి గడించారని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, మండల పార్టీ అధ్యక్షులు కె.అజయ్‌కుమార్, కె.సతీష్, టి.పాల్గుణరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు సత్తారు సత్యం, కె.జగన్నాయకు, నాయకులు చింతాడ గణపతి, పి.హేమలతో పాటు నాలుగు మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

టెక్కలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి.ఆనంద్, డి.లింగమూర్తి, ఆర్.సూర్యకుమారి, కె.రమణ, విశ్వనాథం, గొరింట కృష్ణ, రమేష్, మాధవ్ పాల్గొన్నారు.

రైతు బాంధవుడు వైఎస్సార్

ఇచ్ఛాపురం రూరల్: అన్నదాతల పక్షాన నిలిచి, వారి సంక్షేమానికి బాటలు వేసిన రైతు బాంధవుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖరరెడ్డి అని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. లొద్దపుట్టిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ.. రాశేఖరరెడ్డి పాలనలో ఆంధ్రప్రదేశ్ రామరాజ్యంగా వర్ధిల్లిందన్నారు. కొఠారీలో సర్పంచ్ దుక్క ధనలక్ష్మి స్థానిక నాయకులతో కలసి వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, ఎంపీపీ బోర పుష్ప, జెడ్పీటీసీ సభ్యురాలు యు.నారాయణమ్మ, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, సర్పంచ్‌లు కారంగి త్రినాథ్, ఆశి సులోచన, నీలాపు సారధిరెడ్డి, నర్తు వరప్రసాద్, కౌన్సిలర్ బచ్చు జగన్, ఎంపీటీసీ సభ్యురాలు పిట్ట హేమలత, సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, కారంగి మోహనరావు, బతకల మోహన్‌దాస్, సల్ల దేవరాజు, ఇసురు యాదవరెడ్డి, ఇసురు పరుశురాం, పంది అప్పారావు, కామేశ్‌రెడ్డి, దుక్క ఆనంద్, ఆశి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.


ఇచ్ఛాపురం రూరల్: లొద్దపుట్టిలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు


కంచిలి: రైల్వేస్టేషన్ కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ తదితరులు


సంతబొమ్మాళిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పీఏసీఎస్ అధ్యక్షుడు జగన్నాయకులు తదితరులు


ఇచ్ఛాపురం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పిరియా విజయ, నర్తు రామారావు

నందిగాంలో..

నందిగాం: రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమాన్ని నందిగాంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల కాంప్లెక్స్ అవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రాహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు పేరాడ తిలక్ పలువురు నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ.. పేద ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత రాజన్న అని కొనియాడారు. ఆయన చూపిన ఆశయాలకు అనుగుణంగా అందరూ ముందుకు నడవాలన్నారు. నందిగాం ఎంపీపీ నడుపూరి శ్రీరాంమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమిరి ఫాల్గుణరావు, కుర్మాన బాలకృష్ణరావు, జడ్యాడ జయరాం, అంబుడి విష్ణు, చిన్ని జోగారావు, కణితి నారాయణమూర్తి, బొమ్మాళి గున్నయ్య, తమిరి రాజు, కవిటి యర్రన్న, పూడి ఆశారాణి, దట్టి తనూజ, లొనుపల్లి దనరాజ్, పద్ద బుల్లి నాయుడు, బొంగు మోహన్ రావు, బి.హనుమంతురావు, రోణంకి ధర్మారావు, పాము అచ్చయ్య, పిట్ట శ్రీను, పల్ల అప్పారావు, బర్నాన బాబూరావు ఉన్నారు.

వైఎస్సార్ ఆశయాల సాధనకు కృషిచేద్దాం: జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ

కంచిలి: దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆశయాల సాధన కోసం అందరం కృషిచేద్దామని జడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. కంచిలిలో రైల్వేస్టేషన్ కూడలిలో జరిగిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ఇప్పిలి లోలాక్షి, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, కొల్లి ఈశ్వరరావు, గుమ్మిడి రామదాసు పాల్గొన్నారు. కేసరపడ ఇందిరా కాలనీలోని వైఎస్సార్ విగ్రహానికి మండల పార్టీ సీనియర్ నేత ఇప్పిలి క్రిష్ణారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ పేదలకు చీరలు, దుప్పట్లు, చాపలు పంపిణీ చేశారు. అలాగే మఠం సరియాపల్లి జగనన్న కాలనీ ఆవరణలోని వైఎస్సార్ పార్కులో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి, సర్పంచ్ కొణపల సురేష్‌లు నివాళులర్పించారు. పార్కులో పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను నాటారు. కత్తివరంలో వైఎస్సార్ జయంతి వేడుకలను పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు దుర్గాసి ధర్మారావు ఆధ్వర్యంలో నిర్వహించారు.

కోటబొమ్మాళిలో..

కోటబొమ్మాళి: కోటబొమ్మాళిలో రాజశేఖరరెడ్డి జయంతిని వైఎస్సార్‌సీపీ నాయకులు జరుపుకున్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రోణంకి మల్లయ్య, అన్నెపు రామారావు, ఎస్.హేమసుంధరరాజు, దుక్క రామక్రిష్ణ, సుంకరి జనార్దన, కాల్ల సంజీవరావు, కల్లి విశ్వనాథరెడ్డి, హనుమంతు గోవిందరావు, బమ్మిడి గణపతి, పేడాడ వెంకటరావు, రాంపాత్రుని శివారెడ్డి పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో..

సంతబొమ్మాళి: సంతబొమ్మాళి, నౌపడ, బోరుభద్ర గ్రామాల్లో వైఎస్సార్ జయంతిని నిర్వహించారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందించి వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించిన గొప్ప వ్యక్తి వైఎస్సార్ అని నాయకులు కొనియాడారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు కె.సతీష్, నాయకులు పి.రవికుమార్‌రెడ్డి, ఎన్.భీమారావు, ఎస్.రాజారావు, ఎల్.రాములు, ఎస్.రాజారావు, పి.రామక్రిష్ణ, నరేష్, కె.నాగరాజు, ఎన్.లింగరాజు, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.


టెక్కలి: వైఎస్సార్ విగ్రహం వద్ద కార్మికులకు వస్త్రాలను అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఇచ్ఛాపురం పట్టణంలో..

ఇచ్ఛాపురం: రాష్ట్రంలో ప్రజాసంక్షేమ పాలనకు పునాది వేసిన ఘనత దివంగత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందని జెడ్పీ చైర్మన్ పిరియా విజయ, ఎమ్మెల్సీ నర్తు రామారావులు అన్నారు. ఇచ్ఛాపురం పట్టణంలోని బస్టాండ్ కూడలి వద్ద వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సూచనల మేరకు.. ప్రజలతో మమేకమై ఉంటామన్నారు. ప్రభుత్వ సామాజిక ఆస్పత్రిలో రోగులు, బాలింతలకు పండ్లు, రొట్టేలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి, ఎంపీపీ బోర పుష్ప, వైస్‌చైర్‌పర్సన్లు ఉలాల భారతిదివ్య, లాబాల స్వర్ణమణి, జెడ్పీటీసీ సభ్యురాలు ఉప్పాడ నారాయణమ్మ, నాయకులు బాబూరావు, ప్రకాశరావు పట్నాయక్, పాతిర్ల రాజశేఖర్, నర్తు నరేంద్ర, పిలక సంతు, సాడి శ్యామ్‌ప్రసాద్ రెడ్డి, నర్తు ప్రసాద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అక్కుపల్లిలో...

వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో ఎంపీపీ ఉప్పరపల్లి నీలవేణి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి కార్యక్రమం జరిగింది. నాయకులు ఉప్పరపల్లి ఉదయ్‌కుమార్, బి.లక్ష్మీనారాయణ, డి.విద్యాసాగర్, పిట్ట జోగారావు, రమేష్, లక్ష్మణ్ ఎం.సుధీర్, యోగి, గూడ ఈశ్వరరావు, జోగారావు, జోగి అప్పారావు, డి.పాపారావు ఉన్నారు.

మందస మండలంలో..

కాశీబుగ్గ: మందస మండలంలో వైఎస్సార్ జయంతి వేడుకలు జరిగాయి. బేతాళపురం గ్రామంలో బత్తిని లక్ష్మణరావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అలాగే పలాస మండలం టెక్కలిపట్నం గ్రామం బస్టాండ్ వద్ద జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ పానిల పద్మావతి, ఎంపీపీ ఉంగ ప్రవీణ సాయి, పానిల క్రిష్ణారావు, కోరాడ కరుణకుమార్ పాల్గొన్నారు.


వజ్రపుకొత్తూరు రూరల్: అక్కుపల్లిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

సోంపేటలో..


సోంపేట: వైఎస్సార్ విగ్రహానికి శ్రద్ధాంజలి ఘటిస్తున్న పిరియా విజయ, నిమ్మన దాస్

సోంపేట: వైఎస్సార్ ఆశయ సాధనకు ప్రతీ వైఎస్సార్‌సీపీ కార్యకర్త కృషి చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ పిరియా విజయ అన్నారు. సోంపేట పట్టణంలో ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలను నిర్వహించారు. బస్టాండు వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షుడు శిలగాన భాస్కరరావు, జేసీఎస్ కన్వీనర్ బుద్దాన శ్రీకృష్ణ, సర్పంచ్‌లు నగిరి ప్రభావతి, పాతిన శేషగిరి, ఎస్.హరీష్‌కుమార్, పొందూరు గున్నయ్య, పాల్గొన్నారు.

పలాస మున్సిపాలిటీలో..


కాశీబుగ్గ: వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

కాశీబుగ్గ: వైఎస్సార్ జయంతి వేడుకలు కాశీబుగ్గ సంత మైదానంలో ఘనంగా జరిగాయి. మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పలాస-కాశీబుగ్గ మార్కెట్ అవరణలో ఉన్న వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పించారు. అనంతరం కిడ్నీ రీసెర్చ్ సెంటర్, 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి ప్రాంగణంలో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. పలాస నియోజకవర్గ పరిధిలోని ఎంపీపీలు, జెడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, మున్సిపల్ వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ మండల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు పాల్గొన్నారు.

కవిటిలో..


కవిటి: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ రామారావు

కవిటి: పేదల పెన్నిధి రాజశేఖర్‌రెడ్డి అని ఎమ్మెల్సీ నర్తు రామారావు అన్నారు. కవిటి వైఎస్సార్ కూడలిలోని వైఎస్సార్ విగ్రహం వద్ద వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. నాయకులు కె.ప్రకాష్, వైస్ ఎంపీపీలు పూడి నేతాజీ, కర్రి గోపయ్య, పి.లక్ష్మణరావు, సాడి శ్యాంప్రసాద్ రెడ్డి, పి.నీలాచలం, పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో..


వజ్రపుకొత్తూరు: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

వజ్రపుకొత్తూరు: జనం మెచ్చిన నేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని పీఏంపురం వైఎస్సార్‌సీపీ నాయకులు గొరకల రామారావు అన్నారు. పెద్దమురహరిపురంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ చిత్ర పటానికి నివాళులు అర్పించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేశారు. స్థానిక నాయకులు గొరకల విశ్వనాథం, డి.శ్యామ్, బి.గణేష్, కె.బాలరాజు, ఇ.చలపతి రావు, పి.బాలరాజు, వెంకటేష్, నాగేష్ పాల్గొన్నారు.


మందస మండలం బేతాళపురంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తూ..

ప్రజల విశ్వాసం కోల్పోయే రోజులు దగ్గరలో ఉన్నాయి

- మాజీ మంత్రి అప్పలరాజు

కాశీబుగ్గ: రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే రోజులు దగ్గరలో ఉన్నాయని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస జీఎంఈ కాలనీలో వైఎస్సార్‌సీపీ ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సోమవారం ఉదయం సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఎన్నికల్లో గెలుపోటములు సాధారణమన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం చేపడుతున్నటువంటి చర్యలు సరైనవి కాదని అన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు టీడీపీ ట్రాప్‌లో పడవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రతీ కార్యకర్తకు అండగా ఉంటూ టీడీపీ దౌర్జన్యాలపై పోరాడుతామని భరోసా ఇచ్చారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిబద్ధత కలిగిన నాయకుడన్నారు. ఆయన చేపట్టిన పాలనలో సంక్షేమ పథకాలు పంపిణీ జనం హృదయాల్లో స్థిరంగా ఉన్నాయన్నారు. అమలు చేయగలిగిన పథకాలను మాత్రమే జగన్ ఎన్నికల సమయంలో ప్రకటించారని.. చంద్రబాబులా మోసం చేయరని అన్నారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలకు రూ.15 వేలు ఇస్తామన్నారని, ప్రతీ మహిళలకు నెలకు రూ.15 వందలు, రైతులకు అందించాల్సిన అన్నదాత పథకం నగదు, బీసీలకు 50 ఏళ్లకు పింఛన్ వంటి హామీలు ఇచ్చారని.. అయితే ఈ పథకాలు ఎప్పుడు ఇస్తారో తెలియని పరిస్థితి నెలకొందన్నారు. ఆరు నెలల అనంతరం రాజకీయ పరిణామాలు మారుతాయని.. అప్పుడు పోరాటాలు చేయక తప్పదని అన్నారు. పంచాయతీ సర్పంచ్‌లుగా, ఎంపీటీసీ సభ్యులుగా, ఎంపీపీలుగా, జెడ్పీటీసీ సభ్యులుగా, మున్సిపాలిటీలలో మనమే బలంగా ఉన్నామని అధైర్యపడవద్దని అన్నారు. సమావేశంలో మూడు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన పార్టీ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మాజీ మంత్రి అప్పలరాజు

బాలల హక్కులపై అవగాహన

ఇచ్ఛాపురం: బాలల హక్కులకు భంగం కలిగితే టోల్‌ఫ్రీ నంబర్ 1098కి సంప్రదించాలని జిల్లా చైల్డ్ హెల్ప్‌లైన్ కో ఆర్డినేటర్ కె.శివాజీ విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో జిల్లా మహిళా స్త్రీ శిశుసంక్షేమ శాఖ ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా బాలల రక్షణ అధికారి వారి ఆదేశాల మేరకు విద్యార్థులకు బాలల హక్కులపై సోమవారం అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్ఎం ఎస్.విశ్వనాథం, ఉపాధ్యాయ సిబ్బంది కూర్మయ్య, సూర్యం, జోగేష్, గణేష్ పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కోఆర్డినేటర్ శివాజీ

యువకుడు అదృశ్యంపై ఫిర్యాదు


టెక్కలి రూరల్: స్థానిక గొల్లవీధికి చెందిన యువకుడు వాకాడ రాంబాబు కొద్ది రోజులుగా కనిపించడం లేదని తండ్రి కామేష్ ఫిర్యాదు చేసినట్టు స్థానికులు పోలీసులు సోమవారం తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 15వ తేదీన ఇంటి నుంచి వెళ్లిపోయినట్టు ఫిర్యాదులో పేర్కొన్నారన్నారు. అప్పటి నుంచి బంధువుల ఇళ్లు, హైదారాబాద్ తదితర పట్టణాల్లో వెతికినప్పటికీ ఆచూకీ లేదన్నారు. ఈ ఘటనపై టెక్కలి ఎస్ఐ-2 వెంకటేశ్వరరావు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికే 'మీ కోసం'

కంచిలి: ప్రజా సమస్యల పరిష్కారానికే మీ కోసం (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్ర మాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం మండలస్థాయిలో నిర్వహించతలపెట్టినట్లు స్థానిక తహసీల్దార్ ఎం.వి.కె.ఎస్.రవి పేర్కొన్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఈ మేరకు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఎంపీడీవో వి.నీరజ, ఎంఈవోలు ఎస్.శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు, మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ, ఎంపీఎం ఉమారాణి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మోహనరావు, ఇరిగేషన్ ఏఈ మధుసూదన్ పాణిగ్రాహి, ఏపీవో జి.ధనుంజయ హాజరయ్యారు.

రైల్వే అండర్ పాసేజ్‌లు ఏర్పాటుకు వినతి

కంచిలి: అంపురం, గొల్లకంచిలి గ్రామాలకు వెళ్లే మార్గాల్లో రైల్వే అండర్ పాసేజ్‌లు ఏర్పాటు చేయాలని స్థానిక నేతలు కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును కోరారు. ఈ మేరకు వారు శ్రీకాకుళంలో మంత్రి క్యాంపు ఆఫీస్‌లో సోమవారం కలిసి విన్నవించారు. అలాగే కంచిలి, కవిటి, సోంపేట మండలాలతో పాటు సమీప ఒడిశా గ్రామాల ప్రజలకు ఎంతగానో ప్రయాణ అవసరాలు తీర్చుతున్న సోంపేట రైల్వేస్టేషన్‌ను అభివృద్ధి చేయాలని కూడా కోరారు. మంత్రిని కలిసిన వారిలో మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి మాదిన రామారావు, పైల సూర్యనారాయణరెడ్డి, మద్దిల ఆనంద్, భాస్కర్, జి.మన్మథరావు ఉన్నారు.


కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుకు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

సంక్షేమ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

కాశీబుగ్గ: గిరిజన సంక్షేమ పాఠశాలలో సుదీర్ఘకాలంగా పెండింగులో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, మందస మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సవర కిరణ్‌కుమార్, కర్రి సుందరరావు డిమాండ్ చేశారు. కిల్లోయి కాలనీలోని గిరిజన ఆశ్రమ పాఠశాల వద్ద సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం నిరసన తెలియజేశారు. సంక్షేమ పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వార్డెన్ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. అనంతరం మందస, బుడంబో గిరిజన సంక్షేమ పాఠశాలలను సందర్శించారు. సంఘ సభ్యులు ఎస్.కరుణాకర్, డి.వైకుంఠరావు, కె.జగదీశ్వరరావు పాల్గొన్నారు.


కిల్లోయికాలనీ వద్ద మాట్లాడుతున్న సంఘ ప్రతినిధులు

కాలువలో పూడికతీత పనులు

సంతబొమ్మాళి: మండలంలోని మరువాడ వద్ద 29-ఆర్ వంశధార కాలువలో పూడిక తీత పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. స్థానిక సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి పూజలు చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలువ ద్వారా మరువాడ నుంచి తింగూడు టెయిలెండ్ వరకు ఉన్న ప్రతి ఎకరాకు సాగు నీరు అందించేందుకు పూడిక తీత పనులు దోహదపడతాయన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు అధికారులు సాగునీటి కాలువలపై దృష్టి సారించి మరమ్మతులు చేయడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. సాగునీటి ప్రవహానికి ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెరుగు నూకయ్య, మైలపిల్లి శ్రీరాములు, సూరాడ ధనరాజులు పాల్గొన్నారు.